

నల్ల నర్సింహులు స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

### తెలంగాణ సాయుధ పోరులో

## నల్ల నర్సింహులు కీలకపాత్ర

*అమరవీరుడి జయంతి సభలో వక్తలు*

దేవరుప్పుల, అక్టోబర్ 2: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కడవెండికి చెందిన నల్ల నర్సింహులు పేదల కోసం చేసిన పోరాటం కీలకమైందని పలువురు వక్తలు పేర్కొన్నారు. నల్ల నర్సింహులు జయంతి సందర్భంగా మండలంలోని కడవెండిలో స్తూపం వద్ద సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పోతి రెడ్డి బెల్లినారెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించగా, ఎంపీపీ బస్వ సావిత్రి, బీఆ రఎస్ మండల నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి హాజరై నల్ల నర్సింహులు స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేశ్, ఉపసర్పంచ్ కాశబోయిన నగేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, ఉపాధ్యక్షుడు నల్ల ఉమేశ్, అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, జేరిపోతుల సాయిలు, మండల కోఆప్షన్ సభ్యుడు మజర్ పాషా, యూత్ నాయకులు వంగ అర్జున్, నర్సింహులు వారసులు నల్ల లక్ష్మీపతి, నల్ల వీరస్వామి, నల్ల ఉమ, నల్ల రాంచందర్, స్థానిక నాయకులు పడమటింటి కొమురయ్య, షఫీ, అవోక్, మల్లేష్, సతీష్, కుమార్, యాదగిరి, అంజయ్య, శ్రీను, భిక్షపతి, విష్ణు మూర్తి, విక్రం, సుధాకర్, పెంటయ్య, ఐలయ్య, మొగులయ్య రాములు, సోమయ్య పాల్గొన్నారు

### రైలు నుంచి పడి ఒకరి మృతి

కేసముద్రం : మండలంలోని తాళ్ల పూసపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో రైలు నుంచి పడి ఒకరు మృతి చెందినట్లు జీఆర్పీ ఐవో ఐలయ్య సోమవారం తెలిపారు. బీహార్ రాష్ట్రం గయలోని అకంబా ప్రాంతానికి చెందిన పరంహాంస (53) చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో గయా నుంచి చెన్నై వెళ్తున్నాడు. కేసముద్రం, తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ల మధ్య 430 /18-20 కిలో మీటర్ రాయి వద్ద ప్రమాదవశాత్తు జారి రైలు నుంచి కింద పడి మృతి చెందాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
I, SAMBARI SAAI PRANAVI, D/o. SAMBARI PRAVEEN KUMAR (New Name), previously called SAMBARI BHANUSRI, D/o. SAMBARI PRAVEEN KUMAR (Old Name), and residing at H.No. 35-6-644, Amaravathi Nagar, Gopalpur, Hanamkonda, Hanumakonda District, Telangana State, India. and solemnly declare.

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

# వేతన సంబురం

- అంగన్‌వాడీ టీచర్లకు పీఆర్సీ
- ప్రభుత్వ ఉద్యోగులతోపాటు వేతనాల పెంపు
- వచ్చే పీఆర్సీలో వర్తింప చేసేలా నిర్ణయం
- రిటైర్మెంట్ వయస్సు 65 ఏండ్లు
- జిల్లాలో 677 మంది అంగన్‌వాడీ టీచర్లు, 626 మంది సహాయకులకు లబ్ధి

జనగామ, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ) : అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల దశాబ్దాల కల నెరవేరబోతున్నది. త్వరలో ప్రకటించబోయే పీఆర్సీలో వారిని కూడా చేర్చాలని సర్కారు నిర్ణయించింది. దశాబ్దాలుగా పనిచేస్తున్న తమకు వేతన భద్రతలేదని, పదవీ విరమణ అనంతరం తగిన గౌరవం దక్కడంలేదని అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు పోరాటం చేస్తున్నారు. మెయిన్ అంగన్‌వాడీలతో సమానంగా పనిచేస్తున్న తమకు సరైన గుర్తింపులేదని మినీ కేంద్రాల అంగన్‌వాడీలు కొట్లాడారు. వీటిని కూడా ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని గతంలోనే నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే వీరి పదవీ విరమణ వయసును 65 ఏండ్లకు పెంచి సర్వీస్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రూ.లక్ష, హెల్పర్లకు రూ.50 వేలు ఇచ్చేలా నిర్ణయించారు. పదవీ విరమణ అనంతరం వీరందరికీ నెలనెలా ఆసరా పింఛన్లు ఇవ్వనున్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో పెండింగ్ బిల్లులను సైతం ప్రభుత్వం విడుదల చేసింది. ఒకటి, రెండు రోజుల్లో వారి ఖాతాల్లోకి నగదు జమ చేయనున్నారు. ప్రభుత్వం కురిపించిన వరాల జల్లుతో పలు డిమాండ్లతో సమ్మెకు దిగిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు విధుల్లో చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు త్వరలో ప్రభుత్వం ఇవ్వనున్న పీఆర్సీలో అంగన్‌వాడీ టీచర్లను చేర్చి ఉద్యోగులతోపాటు వారి జీతాలు కూడా పెంచుతామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ నిర్ణయంతో జనగామ జిల్లాలో మొత్తం 656 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు, 39 మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లోని 640 మంది అంగన్‌వాడీ టీచర్లు, 37 మంది మినీ అంగన్‌వాడీ టీచర్ కం హెల్పర్లు, ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాల్లో 626 మంది హెల్పర్లకు లబ్ధి చేకూరనుంది.

**అంగన్‌వాడీల వేతనాలు పెంపు ఇలా..(రూ.ల్లో)**

| సంవత్సరం | అంగన్‌వాడీ టీచర్స్ | మినీఅంగన్‌వాడీ టీచర్స్ | హెల్పర్స్ |
|---|---|---|---|
| 2015 మార్చి 11 | 4,200- 7,000 | 2,200-4,500 | 2,200-4,500 |
| 2017 ఫిబ్రవరి 27 | 7,000-10,500 | 4,500-6,000 | 4,500-6,000 |
| 2021 ఆగస్టు 18 | 10,500-13,650 | 6,000-7,800 | 6,000-7,800 |

### పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

మినీ అంగన్‌వాడీ కేంద్రాల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్‌వాడీల సేవలను గుర్తించి రాష్ట్ర సాధన అనంతరం మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలకు ఏ స్థాయిలో అయితే గుర్తింపు, గౌరవం అందుతున్నాయో మినీ అంగన్‌వాడీలకు ఆదే హోదా కల్పిస్తున్నది. వేతనాలు పెంపు, సెలవుల విషయంలోనూ సమాన గౌరవాన్ని కల్పించింది. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగన్‌వాడీల వేతనాల్లో కేంద్రం వాటా 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 10 శాతం ఉండేది. మోదీ సర్కారు ఆ వాటాను 60-40 శాతానికి మార్చినా సరిగా అమలు చేయడంలేదు. రాష్ట్రంలో పెరిగిన వేతనాల ప్రకారం కేంద్ర వాటా 60 శాతం ఉండాలి. కానీ అంగన్‌వాడీ టీచర్ల వేతనాల్లో 19 శాతం, సహాయకుల వేతనాల్లో 17 శాతం మాత్రమే కేంద్రం ఇస్తున్నది. మిగతాదంతా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నది.

– అంగన్‌వాడీలకు తెలంగాణ సర్కారు అండ..

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తొమ్మిది నెలలకు 2015 మార్చి 11న అంగన్‌వాడీ టీచర్ల వేతనాలను రూ.4,200 నుంచి 7,000కు, మినీ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రూ.2,200 నుంచి 4,500కు ప్రభుత్వం పెంచింది. తిరిగి 2017 ఫిబ్రవరి 27న సీఎం కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను ప్రగతి భవన్‌కు పిలిపించుకొని వారి కష్టసుఖాలు తెలుసుకొని రెండోసారి అంగన్‌వాడీలకు రూ.7,000 నుంచి రూ.10,500కు, మినీ అంగన్‌వాడీలకు రూ.4,500 నుంచి రూ.6,000కి, హెల్పర్లకు రూ. 4,500 నుంచి రూ.6,000 పెంచారు. ప్రభుత్వ ఉద్యోగులకు 30 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిన సందర్భంలోనే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, అంగన్‌వాడీ, ఆశ, హోంగార్డు వంటి వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఫిట్‌మెంట్ వర్తింపజేశారు. 2021 ఆగస్టు 18న మూడోసారి అంగన్‌వాడీ టీర్లకు రూ.10,500 నుంచి రూ.13,650కు, మినీ కేంద్రాల టీచర్లకు రూ.6,000 నుంచి రూ.7,800కు, హెల్పర్లకు రూ.6,000 నుంచి రూ.7,800 వేతనాలు పెరిగాయి. ఏడేళ్లలో అంగన్‌వాడీ టీచర్లకు మూడురెట్ల కంటే అధికంగా (325 శాతం), మినీ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు మూడున్నర రెట్లు (354శాతం) వేతనాలు పెరగడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో అంగన్‌వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పీఆర్సీ వర్తింప చేయడం ఆనందకరం



బచ్చన్నపేట : ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే అంగన్‌వాడీ టీచర్లకు పీఆర్సీ వర్తింప చేస్తూ సీఎం కేసీఆర్ ఆదేశించడం హర్షణీయం. ఉమ్మడి రాష్ట్రంలో మా సమస్యలను ఎవరూ పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకనే సీఎం కేసీఆర్ అంగన్‌వాడీలను టీచర్లుగా గుర్తించి గౌరవించారు. ఇప్పటికే రెండు సార్లు వేతనాలు పెంచారు. సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, సత్యవతికి కృతజ్ఞతలు.

కోమల్ల ఎల్లమ్మ,అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు

### సర్కారుకు రుణపడి ఉంటాం..



జఫర్‌గఢ్ : అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ అంగన్‌వాడీల స మస్యలను పరిష్కరించా రు. రాష్ట్రం వచ్చిన తర్వాత మా వేతనాలు పెంచారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వ ఉద్యోగులతోమాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు పీఆర్సీ వర్తింప చేస్తామని ఆ దేశాలు ఇచ్చారు. మాకు సమాజంలోనూ మంచి గుర్తింపు వచ్చింది. కేసీఆర్ సార్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.

చేగొండ సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్, కూనూరు

### సీఎం కేసీఆర్ సార్ మేలు మరువలేం..



చిల్పూరు : ప్రభుత్వ ఉద్యోగులతోపాటు అంగన్‌వాడీ టీచర్లకు పీఆర్సీ వర్తింప చేస్తూ సర్కారు నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉంది. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్లకు గుర్తింపు ఇచ్చారు. వేతనాలు పెంచడంతోపాటు పీఆర్సీ వర్తించే చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే మాకు సర్కారు సౌకర్యాలు కల్పిస్తున్నది. కేసీఆర్ సార్ మేలు మరువలేం.

-ఎలుగేటి అరుంధతి, అంగన్‌వాడీ టీచర్, చిన్నపెండ్యాల

# బీఆర్ఎస్ విజయానికి సైనికుల్లా పనిచేయాలి

- విపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలి
- ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 2 : వచ్చే ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండే ఎగురవేసేలా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కోరారు. సోమవారం స్థానిక గ్రామ సచివాలయంలో సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధినేత నిర్ణయానికి అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాలని కోరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో సమన్వయంతో పని చేసి స్టేషన్ ఘన్‌పూర్‌లో గులాబీ జండా ఎగురవేస్తామన్నారు. నియోజకవర్గంలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తానని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిని మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభిస్తానని, 1100 మందికి దళితబంధు పథకంలో లబ్ధి చేకూరుస్తామన్నారు. మూడు వేల మందికి గృహలక్ష్మి పథకంలో ఇళ్లకు నిధులు ఇస్తామని, ఫైర్ స్టేషన్‌ను త్వరలో ప్రారంభిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, జఫర్గఢ్ ఎంపీపీ రడపాక సుధర్శన్, స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేశ్, వారాల రమేశ్, సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, వై. కుమార్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ తోట సత్యం, మార్కెట్ డైరెక్టర్ రంగు హరీశ్, జఫర్‌గఢ్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ న నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ చిరంజీవి, కనకం గణేశ్, వార్డు సభ్యురాలు నీలం సుజాత, గుర్రపు నర్సింహ, ఎడ్ల రవీందర్, గుర్రం శంకర్, మాతంగి దేవయ్య, మారపల్లి ప్రసాద్, చింత శ్రీను, తిప్పారపు రమ్య, పావని, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

### జాతిపిత స్ఫూర్తిగా సీఎం కేసీఆర్ పాలన

జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూరితో శాంతియుత పోరాటంతో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు శివునిపల్లి, చాగల్లు గ్రామాల్లో లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం, పద్మశాలి సంఘం, ఇతర సంఘాలు నాయకులు జాతిపిత జయంతిని నిర్వహించారు. గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ చేపట్టిన శాంతియుత పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజాస్వామ్యబద్ధంగా తెలంగాణ ఉద్యమం నిర్వహించి రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు.ఈ నేపథ్యంలో దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేశ్, వారాల రమేశ్, సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, కుమార్ గౌడ్, నాయకులు తోట సత్యం, మహేందర్‌గౌడ్, వార్డు సభ్యురాలు నీలం సుజాత, మాతంగి దేవయ్య, మారపల్లి ప్రసాద్, చింత శ్రీను, తిప్పారపు రమ్య, పావని పాల్గొన్నారు.